


# మనం

## కరీంనగర్

జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్

శనివారం | 19 | ఆగస్టు | 2023 | పేజీలు : 6


# నేతన్నల కళ్ళలో వెలుగులు

### సంతోషం నిండేలా సంక్షేమ పథకాలు: మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్‌బ్యూరో,ఆగస్టు 18( మనం న్యూస్): నేతన్నల కళ్ళలో వెలుగులు నింపి వారి జీవితాల్లో సంతోషాలను పంచేలా అనేక సంక్షేమ పథకాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందని రాష్ట్ర బీసి సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని వి కన్వేన్షన్ హాల్ లో నిర్వహించిన జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత వారోత్సవాల కార్యక్రమంలోమంత్రి గంగుల కమలాకర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నేతన్నల కళ్ళలో వెలుగులు నింపి వారి కుటుంబాలలో సంతోషాలు నిండాలని, ఎక్కడా ఏ నేత కార్మికుడు ఆత్మహత్యలకు పాల్పడకూడదనే దృఢనిశ్చయంతో, తెలంగాణ రాష్ట్రంలో సంపద పెరగాలే, పెరిగిన సంపద పేదలకు అందాలే అని, రాబోయె రోజుల్లో కులవృత్తులపై ఆదారపడ్డ నేతన్నల జీవితాల్లో వెలుగులు నింపేలా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ఆలోచన విధానంతో ఎన్నో సంక్షేమ పథకాలను మిగతా 2లో..



# సర్వాయి పాపన్న గౌడ్‌ది ఆత్మ గౌరవ పోరాటం

### ఆయన స్పూర్తితోనే కెసిఆర్ గోల్కొండపై జెండా ఎగరేశారు

### సిరిసిల్ల అంటేనే నేతన్న, గీతన్న: మంత్రి కెటిఆర్

రాజన్న సిరిసిల్ల, ఆగస్ట్ 18 (మనం న్యూస్): సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌ది తెలంగాణ ఆత్మ గౌరవ పోరాటమని, గోల్కొండ కోటపై జెండా ఎగురవేసిన పోరాట యోధులు ఆయన అని మంత్రి కె.తారక రామారావు అన్నారు. సిరిసిల్ల పట్టణంలో శుక్రవారం నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలకు మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం కెటిఆర్ మాట్లాడుతూ పాపన్న గౌడ్ స్పూర్తితో సిఎం కేసిఆర్ అదే మాదిరి పోరాటం చేసి గోల్కొండ కోటపై జాతీయ జెండా ఎగురవేశారన్నారు. గౌడ కుల సంఘ భవనానికి రెండు ఎకరాల స్థలం, భవన నిర్మాణానికి 2 కోట్లు ఇప్పుడే మంజూరు చేస్తున్నామని ప్రకటించారు. కెసిఆర్ నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలను కడుపులో పెట్టుకుని కాపాడుకుంటున్నామన్నారు. సిరిసిల్ల గౌడన్న లకు తెలంగాణ లో మొదటి సారిగా సేఫ్టీ మోకులు అందజేస్తామన్నారు. జిల్లాలో నీరా కేప్ ఏర్పాటు చేస్తామన్నారు. కోనసీమ, పాపికొండలను మించి సిరిసిల్ల తయారయ్యిందని మంత్రి శ్రీనివాస్ గౌడ్ చెబితే సంతోషం అనిపించిందన్నారు. కరెంట్, సాగునీటి, తాగునీటి కష్టాలను శాశ్వత పరిష్కారం చూపామన్నారు. టాటాలే కాదు, తాతల నాటి కులవృత్తులు బాగు పడాలని, అన్ని వర్గాలు, కులాలు బాగుపడాలని అన్నారు. బిఆర్ఎస్ పాలనలో వెయ్యి గురుకులాలు జూనియర్ కళాశాలలుగా అప్ గ్రేడ్ అయ్యాయని తెలిపారు. మల్కపేట జలాశయంను వచ్చే నెలలో సిఎం కేసిఆర్ చేతుల మీదుగా ప్రారంభిస్తామని, మల్కపేట జలాశయం నుంచి సింగం సముద్రం, అక్కడ నుంచి బట్టల చెరువు మీదుగా నర్మల డ్యాంను నింపుతామని తెలిపారు. ఇప్పటికే నర్మాల మిగతా 2లో..

### ఎన్నికల ఫలితాలెలా వచ్చినా..

# ఏఎన్ఎంలకు అండగా ఉంటా..

### ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



జగిత్యాల ప్రతినిధి, ఆగస్టు 18 (మనం న్యూస్): రాబోయే అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు తమకు భిన్నంగా వచ్చినా కాంట్రాక్ట్ ఏఎన్ఎంలకు అండగా ఉండి పోరాటం చేస్తానని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి స్పష్టం చేశారు. రాజకీయాల నుంచి తాను అంత ఈజీగా పోయే వ్యక్తిని కాదని, తాను ఎమ్మెల్సీగా 2025 మార్చివరకు కొనసాగుతానన్నారు. తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మె చేపట్టిన సెకండ్ ఏఎన్ఎంలకు జీవన్ రెడ్డి శుక్రవారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ సెకండ్ ఏఎన్ఎంలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ విధానంలో పని చేస్తున్న ఏఎన్ఎంల ఉద్యోగాల క్రమబద్ధీకరణ బాధ్యత తానే తీసుకుంటానని హామీనిచ్చారు.కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేసేవరకు అండగా ఉండి పోరాటం చేస్తానని తెలిపారు.

# సర్వాయి పాపన్న ఆశయ సాధనకు కృషి

### మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు

జమ్మికుంట, ఆగస్టు 18 (మనం న్యూస్): భూస్వామ్య, పెత్తందార్ల అరాచకాలకు వ్యతిరేకంగా పోరాడిన మహాయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వరరావు పిలుపునిచ్చారు. జమ్మికుంట పట్టణంలో శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. స్థానిక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద 373 వ జయంతి ఉత్సవాలను మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు, వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి, కమిషనర్ బి.శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య తదితరులు పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ మొగల్ చక్రవర్తుల అరాచకాలను భూస్వాముల పెత్తందార్ల అణిచివేతలను





ఎదిరించి దాదాపు 20 కోటలను జయించి 25 సంవత్సరాల సుపరిపాలన అందించి చివరికి గోల్కొండ కోటను జయించిన యోధులు పాపన్న అని కొనియాడారు. పీడిత వర్గాలకు న్యాయం జరిగేలా బహుజనులకు రాజ్యాధికారం రుచి చూపించి సుపరిపాలన అందించిన గొప్ప చక్రవర్తి ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్, కౌన్సిలర్లు బొంగోని వీరన్న గౌడ్. దేశిని రాధ సదానందం గౌడ్. శ్రీపతి నరేష్ గౌడ్. పొనగంటి రాము పొనగంటి సారంగం గౌడ నాయకులు పూదరి రేణుక శివ గౌడ్ దాసరి రామ్మూర్తి గౌడ్ జమ్మికుంట ఇల్లందకుంట మండల గ్రామాల ప్రజలు గౌడ కులస్తులు జమ్మికుంట పట్టణ గౌడ సంఘ బాధ్యులు పూదరి శ్రీనివాస్ పెరుమండ్ల సుదర్శన్ సట్ల సారయ్య నాగపురి సాయిలు ఆరెల్లి మల్ల గౌడ్, నాగపురి రాజు గౌడ్ ప్రభాకర్ విజయ్ కృష్ణ నాగపురి విజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ యాదవ్ కుటుంబాన్ని పరామర్శించిన సతీష్ యాదవ్

లక్షెట్టిపేట్, ఆగస్టు 18 ( మనం న్యూస్ ): మండలంలోని అంకతి పల్లి గ్రామానికి చెందిన గణవెని గణేష్ ఇటీవల మరణించగా, ఆయన కుటుంబ సభ్యులను శుక్రవారం యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గడ్డం సతీష్ యాదవ్, జిల్లా అధ్యక్షురాలు పుట్ట లావణ్య యాదవ్‌లు పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గణేష్ కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ప్రభుత్వం స్పందించి ఆ నిరుపేద కుటుంబానికి ఐదు లక్షల రూపాయలు అందించడంతో పాటు ఇంటి స్థలం మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార సంఘం డైరెక్టర్ పోచయాదవ్, స్వప్న రెడ్డి, యాదవ సంఘం సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

# ఫీజు రీయంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి

### ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రాము యాదవ్

హుజురాబాద్ రూరల్, ఆగస్టు 18 (మనం న్యూస్): రాష్ట్రంలోని విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్‌లను తక్షణమే విడుదల చేయాలనిఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కేశబోయిన రాముయాదవ్ డిమాండ్ చేశారు. హుజురాబాద్‌లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విడుదల చేయడంలో ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. స్వరాష్ట్రం వస్తే నిధులు నియామకాలు వస్తాయని విద్యార్థులు కోటి ఆశలతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో విద్యార్థులకు మొండి చేయి చూపడం చాలా అన్యాయమన్నారు. ఫీజు బకాయిలు సరిగా విడుదల చేయకపోవంతో కళాశాల యాజమాన్యాలు విద్యార్థులను ఫీజులు కట్టాలని వేధిస్తున్న పరిస్థితి కనిపిస్తోందన్నారు.ఇప్పటికైనా ఉన్నత విద్య పై ప్రత్యేక శ్రద్ధా పెట్టాలని విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి విద్యార్థులను అందుకోవాలని హెచ్చరించారు. పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలు విడుదల చేయకపోతే రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ' కార్యక్ర మంలో నాయకులు రాజేష్, నాగ, వంశీ,



సందీప్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన



ఇల్లంతకుంట, ఆగస్టు 18 ( మనం న్యూస్): తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు శుక్రవారం మండల విద్యాధికారి కార్యాలయం ఎదుట నోటికి నల్లగుడ్డలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. హైదరాబాదులోని ఎస్ పి డి కార్యాలయం వద్ద నిర్వహించిన శాంతియుత ర్యాలీని పోలీసులు అడ్డుకోవడాన్ని ఖండిస్తూ భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీలు నర్సయ్య, మల్లేష్, హేమావతి ఎం ఐ ఎస్ రేణుక, సీసీఓ భాగ్యలక్ష్మి, మెసెంజర్ నర్సయ్య పాల్గొన్నారు.

# ఘనంగా సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

తిమ్మాపూర్, ఆగస్టు 18 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్న 373వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న గౌడ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు.

**పోరండ్ల గ్రామంలో..** సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం మండల అధ్యక్షులు గడ్డం శ్రీకాంత్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ జిల్లా రఘునాథపల్లి మండలం ఖిలాషా పూర్ గ్రామంలో జన్మించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ నాటి భూస్వామ్య పెద్ద దారుల పోకడలను తట్టు కోలేక సొంతం సైన్యం ఏర్పాటు చేసి భూస్వాములు జాగిర్దారులకు వ్యతిరేకంగా మహా ఉద్యమాన్ని నడిపారన్నారు. ఎన్నో రాజ్యాలను గెలుచుకుని గోల్కొండ కోటపై జెండా ఎగరేసి బహుజనుల వీరత్వాన్ని తెలియజేసిన మహోన్నత గొప్ప వ్యక్తి ఆయన అని తెలిపారు. బహుజనుల కోసం నిరంతరం తన జీవితాన్ని త్యాగం చేసి ఎంతో మందిని భూస్వామ్య పెత్తందారుల కబంధహస్తాల నుండి బయటకు తీసుకువచ్చి ఆయన అభ్యున్నతి కోసం పాటుపడిన ఆయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మండల అధ్యక్షులు గడ్డం శ్రీకాంత్



,నాయకులు వెంకటేష్, పల్లె అంజయ్య, ఆరెల్లి వీరయ్య, గడ్డం కుమార్, వెల్ది కనకయ్యలతో పాటు గౌడ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

**మన్నెంపల్లిలో...** తిమ్మాపూర్ మండలంలోని మన్నెంపెల్లి గ్రామంలో శుక్రవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373 వ జయంతి వేడుకలను సంఘ అధ్యక్షులు కొయ్యడ రాములు గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేడి అంజయ్య, ఉప సర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్, నాయకులు ఎస్ ఎల్ గౌడ్, తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం తిమ్మాపూర్ మండల్ అధ్య క్షులు రావుల శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘం నాయ కులు బుర్ర కనుకయ్య గౌడ్, కొయ్యడ తిరుపతి గౌడ్, కొయ్యడ సమ్మయ్య గౌడ్, సుధ గోని శ్రీనివాస్ గౌడ్, తాళ్లపల్లి కిరణ్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి దేవరకొండ శ్రీనివాస్, తెలంగాణ ఆలిండియా అంబేడ్కర్ సంఘం తిమ్మాపూర్ మండల్ అధ్యక్షులు పార్నంది జలపతి, బూడిద వేణు కుమార్, పార్నంది సంపత్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, గుంటి రాములు, పార్నంది రాజయ్య, చానకొండ కనకయ్య, అసోద సురేష్, పొట్ట కుమార్, పార్నంది స్వామి, సిర్ర రాజు, సుధాగోని రాజు, గుంటి వినీత్ తో పాటు గౌడ కులస్తులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

### ఫ్యాషన్ డిజైన్‌లో శిక్షణ తీసుకున్న

## మహిళలకు సర్టిఫికెట్ల పంపిణీ



చిగురుమామిడి, ఆగస్టు 18 (మనం న్యూస్)ః మండలంలోని సుందరగిరి గ్రామంలో జనవికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నాబార్డ్ వారి సౌజన్యంతో నిర్వహించిన అడ్వాన్స్‌డ్ ఫ్యాషన్ డిజైనింగ్ ఎల్ఈడిపి శిక్షణ తీసుకున్న మహిళలకు 750 రూపాయల స్టడీ పాయింట్, సర్టిఫికెట్లను నాబార్డ్ ఏజీఎం ఎస్.జయప్రకాష్ చేతుల మీదుగా శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణ అనంతరం మహిళలు స్వశక్తితో ఆర్థికంగా స్థిరపడాలని తెలిపారు. ఈ శిక్షణతో జే ఎల్ జి గ్రూపుల ద్వారా క్రెడిట్ లింకేజీ చేసుకొని వ్యవస్థాపక యూనిట్లను ప్రారంభించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనవికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యదర్శి పెండ్లి సంపత్ కుమార్, జన వికాస ప్రతినిధి రాజు, ట్రైనర్ మనీషా, శిరోమణి, ఎస్ఎస్ జి మహిళలు పాల్గొన్నారు.

## కరీంనగర్ ఫోటోగ్రాఫర్‌కు అంతర్జాతీయ స్థాయి పోటీలో బంగారు పతకం



కరీంనగర్, ఆగస్టు 18 (మనం న్యూస్)ః ఆర్టిస్ట్ ప్రపంచ ఫోటోగ్రఫీని పురస్కరించుకొని మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఆర్టిస్టిక్ ఇంటర్నేషనల్ సిలన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫోటోగ్రఫీ పోటీల్లో కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన సిగ్మా ఫోటో స్టూడియో నిర్వాహకులు మహిమల కేదార్ రెడ్డికి బ్లాక్ అండ్ వైట్ ఫోటోగ్రఫీ విభాగంలో బంగారు పతకం లభించింది. ఈ పోటీల్లో 220 మంది దేశ విదేశాల నుండి ఫోటో గ్రాఫర్లు పాల్గొనగా, బ్లాక్ అండ్ వైట్ విభాగంలో కేదార్ రెడ్డి తీసిన ఫోటోకు గోల్డ్ మెడల్ లభించింది. కాగా వచ్చే నెల 20వ తేదీన మధ్యప్రదేశ్ లోని ఇండోర్‌లో ఈ పోటీల్లో విజేతలకు బహుమతులను అందించనున్నారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ పోటీల్లో బంగారు పతకం సాధించిన కేదార్ రెడ్డిని బిఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరి శంకర్, ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సిరి రవి, పట్టణ అధ్యక్షుడు కొప్పుల కనకారావు, సెక్రెటరీ రమేష్, పూజ కలర్ ల్యాబ్ నిర్వాహకులు రాజేశ్వర్ రెడ్డి, రావి సురేష్ , సానా అశోక్, రాజ శేఖర్, రంజిత్, శ్రీనివాస్, అశోక్, వెంకటేష్ వినయ్ , ఫోటో, వీడియో గ్రాఫర్ల అసోసియేషన్ సంఘ సభ్యులు ప్రముఖులు అభినందించారు.

### సర్వాయి పాపన్న స్ఫూర్తితో

# యువత ముందుకు సాగాలి

### రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, ఆగస్టు 18 (మనం న్యూస్): బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటాల స్ఫూర్తితో యువతరం ముందుకు సాగాలని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం సర్వాయి పాపన్న 373 జయంతి పురస్కరించుకొని గోదావరిఖని ప్రధాన చౌరస్తా, బి పవర్ హౌస్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు ఎమ్మెల్యే చందర్ ముఖ్యఅతిథిగా హాజరై, సర్వాయి పాపన్న చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కులవృత్తితో జీవిస్తున్న నిరుపేద ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన వారిపై సర్వాయి పాపన్న పోరాటాలు చేసేవారన్నారు. పేద ప్రజానీకం సంక్షేమం కోసం ఎంతగానో కృషి చేశారని, ఆయన స్ఫూర్తితో బడుగు బలహీన వర్గాల ప్రజలు పోరాటాలు చేసి తమ హక్కులను సాధించుకున్నారని తెలిపారు. ఆయన ఆశలు ఆశయాలు ఆలోచనలకు అనుగుణంగా యువత ముందుకు సాగినప్పుడే నిజమైన నివాళులు అర్పించిన వారమవుతామన్నారు. త్వరలో రామగుండం కార్పొరేషన్ పరిధిలో సర్వాయి పాపన్న విగ్రహం ఏర్పాటు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. గౌడ కులస్తుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి అనేక సంక్షేమ పథకాలను చేపట్టారన్నారు. రాష్ట్రంలోని నిరుపేద ప్రజానిక సంక్షేమం కోసం ఎల్లవేళలా కృషి చేస్తున్న కేసీఆర్ కు ప్రతి ఒక్కరు అండగా, మద్దతుగా నిలవాలని ఆయన కోరారు. రాబోయే ఎన్నికలలో కేసీఆర్ ని హ్యాట్రిక్ సీఎంగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో రామగుండం నగర మేయర్ డాక్టర్ బింగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్



రావు, గౌడ సంఘ నాయకులు వేగోళపు శ్రీనివాస్, పొన్నం లక్ష్మణ్, వంగ శ్రీనివాస్ గౌడ్ , కోట రవి, గడ్డం శ్యాం, తోడిటి శంకర్ గౌడ్, బాలసాని స్వామి గౌడ్, మండ రమేష్,దాసరి రఘు,గున్నాల శ్రీధర్, కొమురయ్య, బెంద్రే నాగభూషణం, భూసారపు సంతోష్, బిక్షపతి, కేశవ్, సుధాకర్, అశోక్, శ్రావణ్, రాజు, ప్రవీణ్, నరేష్, నవీన్, రాజమల్లు, పున్నం విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లె దవాఖానను పరిశీలించిన కేంద్ర బృందం



జమ్మికుంట, ఆగస్టు 18 (మనం న్యూస్)ః స్థానిక మారుతి నగర్‌లోని పల్లె దవాఖాన సెంటర్‌ను జాతీయ నాణ్యత ప్రమాణాల బృందం శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కార్యక్రమాలు, రికార్డులు జన ఆరోగ్య సమితి సమావేశాలు సీజనల్ వ్యాధులకు సంబంధించిన రికార్డులు, పల్లె దవాఖాన పరిశుభ్రత, ఆన్ లైన్ డేటాను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ పరిశీలనలో 70 మార్కులు సాధించినట్లయితే జాతీయ స్థాయి ప్రశంసా పత్రముతో పాటు లక్షా ఇరవై ఎనిమిది వేల రూపాయల నగదు పారితోషికం అందించనున్నట్లు తెలిపారు. పారితోషికంలో 25 శాతం ఆరోగ్య సిబ్బందికి, 75 శాతం పల్లె దవాఖాన అభివృద్ధికి కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తనిఖీ బృందం డాక్టర్ ప్రీతి సూర్యకాంత్ లోగడే, డాక్టర్ సుబ్రహ్మణ్యం, స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ పొనగంటి శ్రీలత, జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ లలితాదేవి, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు, వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సనా జవేరియా, పల్లె దవాఖాన వైద్యులు మహోన్నత పటేల్, అపర్ణ, హిమబిందు, ఎన్.వివేకానంద రెడ్డి, డిపిఓ తులసి రవీందర్, క్వాలిటీ మేనేజర్ సాగర్, శంకర్ రెడ్డి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామనాథం, సూపర్వైజర్లు రత్నకుమారి, అరుణ, సదానందం, అనిల్ కుమార్, శ్రీకాంత్ తో పాటు వైద్య ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





### నిరుపేద మహిళకు

# గ్యాస్ సిలిండర్, స్టవ్ వితరణ

లక్షెట్టిపేట్, ఆగస్టు 18 (మనం న్యూస్ ): మండలంలోని వెంకట్రావ్ పేట్ గ్రామానికి చెందిన లచ్చవ్వ అనే నిరుపేద కుటుంబానికి చెందిన మహిళకు శ్రీ శివసాయి గణేష్ సేవ సమితి ఆధ్వర్యంలో ఇండేన్ గ్యాస్ సిలిండర్‌తో పాటు గ్యాస్ స్టవ్‌ను శుక్రవారం అందించారు. వినాయక్‌రావు కుమారులు రవి చరణ్, సాయి చరణ్ ల ఆర్థిక సహాయంతో సదరు మహిళకు గ్యాస్‌స్టవ్‌తో పాటు సిలిండర్‌ను పంపిణీ చేశారు. అలాగే శ్రీ శివసాయి గణేష్ సేవాసమితి ఆధ్వర్యంలో నాలుగు నెలలు నెలకు వెయ్యి రూపాయల చొప్పున కిరాణం సరుకుతో పాటు వెంకట్రావుపేట సమితి వచ్చే నెల గ్యాస్ రీఫిల్ డబ్బులు ఇస్తామని తెలిపారు. రెండు నెలల తర్వాత గ్యాస్ రీఫిల్ మా సమితి చెల్లింస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ శివసాయి గణేష్ సేవ సమితి అధ్యక్షులు, వినాయక రావు, ఆయన కుమారులు, కాండ్రపు లావణ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న పౌరుషం ఆదర్శంగా

# రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు సాగాలి

## మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 18 (మనం న్యూస్): సర్వాయి పాపన్న పోరాట పటిమ, పౌరుషాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని రాజ్యాధికారమే లక్ష్యం గా ముందుకు సాగాలని బిసి సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ పిలుపునిచ్చారు. బహుజనులు, అణగారిన పేద ప్రజల కోసం అహర్నిశలు కృషిచేసిన మహానుభావులు సర్దార్ సర్వాయి పాపన్న అని కొని యాడారు. శుక్రవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ అధ్యక్షతన అలుగునూర్ బ్రిడ్జి వద్ద నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న 373 జయంతి ఉత్సవాల్లో మంత్రి పాల్గొని సర్వాయి పాపన్న విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాకముందు పోరాట యోధులను , మహానీయులను సమైక్య ప్రభుత్వం విస్మరించిందని, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత తెలంగాణ పోరాట యోధులను, మహనీయులను బాహ్య ప్రపంచానికి తెలియజేసేలా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం మహనీ యుల ఆశయాలను కొనసాగిస్తుందన్నారు. ఆయన చరిత్రను బాహ్య ప్రపంచానికి తెలిపే విధంగా కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. పాపన్న గౌడ్ ఒక గౌడకులానికే కాకుండా బిసి సామాజిక వర్గంలోని అన్ని కులాలకు సహకరించిన ధీరుడని , పెత్తందారులను ఎదురించి పేద ప్రజలకు అండగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ వై.సునీల్ రావు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బి.గోపి, అడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయి, మాజీ ఎమ్మెల్యే కోడూరి సత్యనారాయణ



గౌడ్, బిఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్లా హరిశంకర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డ వేణి మధు, బిఆర్ఎస్ నాయకులు కలర్ సత్తన్న, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్, కార్పొరేటర్ గుగ్గిళ్ళ జయశ్రీ శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి గుగ్గిల్ల శ్రీనివాస్ గౌడ్, గోప జిల్లా అద్యక్షులు అమరగోని నర్సయ్య గౌడ్, గోప కార్యదర్శి జక్కని మల్లేశం గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర నాయకులు దూలం సంపత్ గౌడ్, తాల్లపల్లి హరి కుమార్ గౌడ్, జక్కని వీర స్వామి గౌడ్, తాల్లపల్లి ఎల్లాగౌడ్, గణపతి గౌడ్, కార్పొరేటర్లు శారద, ఐలయ్య యాదవ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి గనిలో ప్రమాదం

## కాంట్రాక్ట్ కార్మికుని మృతి...



గోదావరిఖని, ఆగష్టు 18 (మనం న్యూస్): సింగరేణి ఆర్జీ వన్ ఏరియా,జిడికే11 ఇంక్లైన్ లో గురువారం రాత్రి గని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో కాసిపేట గ్రామానికి చెందిన కృష్ణ మురారి అనే కాంట్రాక్టు కార్మికుడు మృతి చెందగా మరో కార్మికునికి తీవ్ర గాయాలయ్యాయి. కృష్ణ మురారికి భార్య ఇద్దరు కుమారులున్నారు. జెఎంఎస్ అనే ప్రైవేట్ కంపెనీలో ఆపరేటర్ గా పని చేస్తున్న కృష్ణ మురారి గురువారం బుల్లెట్ షిప్టులో కంటిన్యూస్ మైనర్ టు నడుపు తున్న క్రమంలో ప్రమాదవశాత్తు సైడ్ వాల్ మీద పడి మృతి చెందాడు. కృష్ణ మురారి మృతదేహాన్ని గోదావరిఖని ఏరియా హాస్పిటల్ కు తరలించారు. హాస్పిటల్ కు చేరుకున్న కార్మిక సంఘాల నాయకులు జేఎంఎస్ కంపెనీ నిర్లక్ష్యంపై మండిపడ్డారు. సింగరేణిలో ఎక్కడలేని విధంగా జీడికే 11 ఇంక్లైన్ లో మొత్తం తొమ్మిది షిఫ్టులు నడుస్తున్నా యని, ఈ బాయిలో రెండు కంటిన్యూస్ మైనర్లు కాంట్రాక్టు పద్ధతిలో ఉన్నాయన్నారు. జేఎంఎస్ కంపెనీ ద్వారా నడుస్తున్న కంటిన్యూస్ మైనర్ టూలో ప్రమాదంలో ఆపరేటర్ కృష్ణ మురారి చనిపోవడం పూర్తిగా యజమాన్య నిర్లక్ష్యంతో జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కంటిన్యూస్ మైనర్ ఆపరేటర్ చేసేటప్పుడు 15 మీటర్ల దూరంలో రిమోట్ కంట్రోల్ తో చేయవలసిన అవసరం ఉందని, కానీ ఆ రిమోట్ కంట్రోల్ చెడిపోయి వారం రోజులు అవుతున్న యజమాన్యం పట్టించు కోలేదన్నారు. ఈ ప్రమాదం పూర్తిగా జేఎంఎస్ కంపెనీ నిర్లక్ష్యంతో జరిగిందని కార్మిక సంఘాలు పేర్కొన్నాయి. ఈ ప్రమాదానికి కారణమైన అధికారులపై తక్షణమే చర్య తీసుకుని, మృతుని కుటుంబానికి యాక్సిడెంట్ బెనిఫిట్ అందించడమే కాకుండా కోటి రూపాయల పరిహారం యాజమాన్యం చెల్లించాలని డిమాండ్ చేశారు.

# మోసానికి పాల్పడ్డ గల్ఫ్ ఏజంట్ల అరెస్ట్



జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్ 18 (మనం న్యూస్): జీవనోపాధి కోసం విదేశాల్లో ఉద్యోగాలు చేయాలన్న ఆశతో తమను ఆశ్రయించిన అమాయకులను గల్ఫ్కు పంపిస్తామని నమ్మబలికి మోసానికి పాల్పడ్డ ఇద్దరు ఏజంట్లను శుక్రవారం జగిత్యాల పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. జగిత్యాల డిఎస్పీ వెంకటస్వామి విలేకరుల సమావేశంలో వారి వివరాలు వెల్లడించారు. ఆయన కథనం మేరకు రాచకొండ మహేష్, వాసు అనే ఇద్దరు ఏజంట్లు జిల్లాలోని దాదాపు 120 మందిని గల్ఫ్కు పంపిస్తామని చెప్పి వారి వద్దనుంచి దాదాపు మూడు కోట్ల రూపాయలు వసూలు చేశారు. అనంతరం వారికి వీసాలు అందించకుండా తప్పించుకు తిరుగుతున్నారు. బాధితులు ఎస్పీ భాస్కర్ను కలిసి గోడు వెళ్లబోసుకుని ఫిర్యాదు చేశారు. పట్టణ సిఐ నటేష్ ఆధ్వర్యంలో మూడు బృందాలు గాలింపు జరిపి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 19 లక్షల రూపాయల విలువ చేసే రెండు కార్లు, మూడు తులాల బంగారం, అయిదు లక్షల విలువైన మొబైల్ ఫోన్లు, రెండున్నర లక్షల నగదు, కంప్యూటర్లు, ల్యాప్టాప్లు, ఏసీలను స్వాధీనం చేసుకొని ఇద్దరిని రిమాండుకు తరలిస్తున్నట్లు తెలిపారు.

# విజయవంతంగా కొనసాగుతున్న రెండవ విడత గొర్రెల పంపిణీ

### 75శాతం సబ్సిడితో 10వేల 789 యూనిట్ల పంపిణీకి చర్యలు

### దశలవారిగా గొర్రెల యూనిట్ల పంపిణీ

పెద్దపల్లి, ఆగష్టు 18(మనం ప్రతినిధి): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం జిల్లాలో విజయవంతంగా కొనసాగుతుంది. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ఖాన్ ఆదేశాల మేరకు ప్రతి మం డలంలోని వివిధ గ్రామాలలో ప్రాధాన్యతక్రమాన్ని అనుసరించి గొల్ల,కురుమ లబ్దిదారులకు గొర్రెల పంపిణీ కార్యక్రమం విజయవంతంగా అములవుతోం ది. జిల్లాలో గొర్రెల పంపిణీ పథకం క్రింద మొదటి దశలో రూ.127కోట్ల 55లక్షల వ్యయంతో 10వేల 204గొర్రెల యూనిట్ల క్రింద పంపిణీ చేసిన






2లక్షల 20వేల గొర్రెల ద్వారా పుట్టిన 5లక్షల 40వేల గొర్రె పిల్లల వలన మాంసం ఉత్పత్తి 2022-23సంవత్సరానికి 18వేల600మెట్రిక్ టన్నులకు పెరిగి, 1,116కోట్ల వార్షిక ఆదాయం సమాకూరింది. మొదటి విడత గొర్రెల పంపిణీ యూనిట్ల పంపిణీ సత్ఫలితాలు అందించడంలో ప్రభుత్వం రెండవ విడత గొర్రెల పంపిణీ ప్రారంభించింది. రెండవ దశలో గొర్రెల పంపిణీ యూనిట్ల పంపిణీ కోసం ప్రభుత్వం యూనిట్ ధరను లక్షా25వేల రూపాయల నుంచి లక్షా 75వేల రూపాయలకు పెరిగింది. 75శాతం సబ్సిడితో గొర్రెల యూనిట్ల రెండవ దశచేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించగా, పెద్దపల్లి జిల్లాలో రెండవ విడతలో 10వేల 789యూనిట్ల పంపిణీకి ప్రణాళిక సిద్ధం చేసింది.

**ప్రాధాన్యత క్రమంలో గొర్రెల యూనిట్ల పంపిణీ**

పెద్దపల్లి జిల్లాలో రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం ప్రతి మండలంలోని గ్రామాల వారీగా ప్రాధాన్యత క్రమంలో లబ్దిదారులకు పంపిణీ చేయడం జరుతుంది. జిల్లాలో ఇప్పటి వరకు 2వేల 126మంది లబ్దిదారులు తమ వాటా చెల్లించగా, 498మంది లబ్దిదారులకు గొర్రెల యూనిట్లు పంపిణీ చేశారు. పెద్దపల్లి నియోజకవర్గంలో పెద్దపల్లి మండలంలో 46,ఎలిగేడు మండలంలో 24, జూలపల్లి మండలంలో 36,ఓదెల మండలంలో 54, శ్రీరాం పూర్ మండలంలో36,సుల్తానాబాద్ 60 గొర్రెల యూనిట్లను ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా లబ్దిదారులకు అందించారు. రామగుండం నియోజకవర్గ పరిధిలోని అంతర్గాం 26,పాలకుర్తి 48,మంథని నియోజకవర్గ పరిధిలోని మంథని మండంలో 22,రామగిరి 36,ముత్తారం 36,కమాన్పూర్ 26,ధర్మపురి నియోజకవర్గ పరిధిలో ధర్మారం 48గొర్రెల యూనిట్లు పంపిణీ చేశారు.



## జమ్మికుంట వాసికి జాతీయ స్థాయి ఫోటోగ్రఫీ పోటీల్లో పురస్కారం



జమ్మికుంట, ఆగస్టు 18 (మనం న్యూస్ః ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకల సందర్భంగా ఫొటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో శుక్రవారం విజయవాడలో నిర్వహించిన జాతీయ స్థాయి ఫొటోగ్రఫీ పోటీల్లో జమ్మికుంటకు చెందిన వడ్లూరి అరుణ్‌కుమార్‌కు హానర్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డు లభించింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన డాక్టర్ జెవి.రావు, ప్రొఫెసర్ కె.హేమచంద్రరెడ్డి, మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్, మాజీ ఎంపి గోకరాజు చేతుల మీదుగా అరుణ్‌కుమార్‌కు అవార్డు ప్రదానం చేశారు. అవార్డు పొందిన అరుణ్ కుమార్‌ను ఫౌండేషన్ చైర్మన్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, అతని మిత్రులు సునీల్, బ్రహ్మం, సత్యం, వీరేశం తదితరులు అభినందించారు.

## ఆన్ లైన్ ద్వారా సాక్షి వాంగ్మూలం నమోద

వేములవాడ టౌన్, ఆగస్ట్ 18 (మనం న్యూస్): వేములవాడ పట్టణం లోని అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కోర్టులో విచారణలో ఉన్న రెండు క్రిమినల్ కేసుల్లో సాక్షిగా ఉన్న వైద్యుని వాంగ్మూలాన్ని శుక్రవారం ఆన్‌లైన్‌లో జూమ్ వీడియో ద్వారా కోర్టు మొదటి సారిగా స్వీకరించింది. వివరాల్లోకి వెళితే చందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని హత్యాయత్నం కేసు విచారణకు రాగా ఆ కేసులో బాధితునికి చికిత్స చేసిన ఘటన, బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వేధింపులతో అమ్మాయి ఆత్మహత్య చేసుకున్న కేసులో పోస్టుమార్టం చేసిన సందర్భంలో డాక్టర్ గా ఈ రెండు కేసుల్లో సిరిసిల్ల ఏరియా ఆసుపత్రిలో డాక్టర్ గా పనిచేసిన సుస్వేత సాక్ష్యం ఇవాల్సి ఉంది. ప్రస్తుతం ఆమె జడ్చర్ల ఆసుపత్రికి బదిలీపై వెళ్ళింది. ప్రస్తుతం ఆమె గర్భిణిగా ఉండి, కోర్టుకు హాజరు కాలేని పరిస్థితిలో ఉండగా, జడ్జి ఎస్.రవీందర్ ఆమె సాక్షాన్ని అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గౌరు రాజిరెడ్డి, న్యాయవాదులు రఘురామన్, నక్క దివాకర్ల సమక్షంలో ఆన్ లైన్ ద్వారా నమోదు చేశారు.

# మోదీ సహకారంతో రూ. ఏడు వేల కోట్లకుపైగా నిధులు తెచ్చాను

**కేంద్రం నిధులు వెచ్చిస్తున్నా కెసిఆర్ ప్రభుత్వం సహకరించడం లేదు**

**బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపి బండి సంజయ్**



కరీంనగర్, ఆగస్టు 18 (మనం న్యూస్)ః కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం గత నాలుగేళ్లలో ఏడు వేల కోట్లకుపైగా నిధులు ఖర్చు చేసినట్లు బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ తెలిపారు. జాతీయ రహదారుల నిర్మాణం కోసం ఏకంగా 4 వేల 624 కోట్ల 84 లక్షల రూపాయల నిధులు తీసుకొచ్చినట్లు వెల్లడించారు. పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం నరేంద్రమోదీ ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులిచ్చేందుకు సిద్ధమైనా బీజేపీకి పేరొస్తుందనే అక్కసుతో కేసీఆర్ ప్రభుత్వం సహకరించడం లేదన్నారు. శుక్రవారం కరీంనగర్ లోని 48వ డివిజన్ లో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు, డాక్టర్ పవన్ కుమార్, అనూప్ సహా పలువురు బీజేపీ నేతలతో కలిసి డివిజన్‌లో పర్యటించి, ప్రజలను కలుసుకుని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొత్తపల్లి టౌన్ లో రూ.9 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైట్లను ప్రారంభించారు. అక్కడి నుండి కొత్తపల్లి రూరల్ మండలం నాగుల మల్యాల గ్రామానికి వెళ్లారు. మండలంలోని 8 గ్రామాల్లో హైమాస్ లైట్స్ ను ఏర్పాటు చేసే పనులకు భూమి పూజ చేశారు.




**ఓపెన్ టు ఆల్ చదరంగం పోటీల పోస్టర్ ఆవిష్కరణ**

కరీంనగర్, ఆగస్టు 18 (మనం న్యూస్)ః స్థానిక వైశ్య భవన్‌లో జగన్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 20న నిర్వహించను న్న ఓపెన్ టు ఆల్ చదరంగం పోటీల పోస్టర్ ను జీనియస్ చెస్ అకాడమీ డైరెక్టర్ అండ్ కోచ్ కంకటి అనుప్ కుమార్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ టోర్నమెంటు విద్యార్థులకే గాకుండా సీనియర్లకు కూడా ఉపయోగపడుతుందన్నారు. ఈ పోటీల్లో క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగన్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు కేశెట్టి జగన్, టోర్నీ ఆర్గనైజర్ తాటిపల్లి సతీష్ బాబు, సీనియర్ కోచ్ కుమార్, సృజన్, అభిరామ్, పాల్గొన్నారు.

## ఘనంగా సర్వాయి పాపన్న జయంతి వేడుకలు



వేములవాడ టౌన్, ఆగస్ట్ 18 (మనం న్యూస్): సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373 వ జయంతి వేడుకలను శుక్రవారం వేములవాడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాపన్న గౌడ్ అన్ని వర్గాలను కలుపుకొని అప్పటి నియంతృత్వ, నిరంకుశ శక్తులకు వ్యతిరేకంగా పోరాడారని గుర్తు చేశారు. పాపన్న జీవితం స్ఫూర్తిదాయకమని అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్, మహనీయులు స్ఫూర్తిగా తెలంగాణ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నరాల శేఖర్, నీలం శేఖర్, చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, నేరెళ్ళ తిరుమల్ గౌడ్, మాజీ సర్పంచ్ రాంరెడ్డి, మ్యాకల శ్రీనివాస్, బొజ్జ కనుకయ్య, సోమినేని బాలు, సత్యనారాయణగౌడ్, శ్రీకాంత్ గౌడ్, రాజేందర్, వెంకటేశం, రవి, రాము, శేఖర్, మహేష్, అనిల్, విజయ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అలుగునూరులో బిజెపి శ్రేణుల రాస్తారోకో

**భారీగా స్తంభించిన ట్రాఫిక్...అరెస్టు చేసిన పోలీసులు**

తిమ్మాపూర్, ఆగస్టు 18 (మనం న్యూస్)ః నిరుపేద ప్రజలకు డబల్ బెడ్ రూమ్ లు అందించాలని, 2014 ,2019 ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించిన మేనిఫెస్టోలోని హామీలను అమలు చేయాలని, అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడానికి తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అలుగునూరు చౌరస్తాలో జిల్లా,అసెంబ్లీ కన్వీనర్ ల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన తెలుపుతూ బిజెపి శ్రేణులు సుమారు అరగంట పాటు రాస్తారోకో చేపట్టారు. ఈ రాస్తారోకోతో హైదరాబాద్, వరంగల్ ప్రధాన రహదారి లో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. పోలీసులు రంగ ప్రవేశం చేసి 30 మందికి పైగా బిజెపి నేతలను బలవంతంగా వ్యాన్ లో ఎక్కించి చేసి పోలీస్ శిక్షణ కేంద్రానికి తరలించి కేసు నమోదు చేసారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలోని కెసిఆర్ ప్రభుత్వం ఎన్నికల హామీల మేరకు, ప్రకటించిన సంక్షేమ పథకాలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందన్నారు. రెండు పర్యా యాలు ఎన్నికల సందర్భంగా ప్రకటించిన పథకాలను ఇంకా సక్రమంగా అమలు చేయలేని దౌర్భాగ్యస్థితి లో కెసిఆర్ సర్కార్ ఉన్నందుకు సిగ్గుపడాలన్నారు. రాష్ట్రంలోని కెసిఆర్ సర్కార్ మాటల ప్రభుత్వమని, బి.ఆర్.ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నర ఏళ్ల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా డబల్ బెడ్ రూమ్ ఇల్లులు, వివిధ రకాల పింఛన్లు, రేషన్ కార్డులు, దళిత బంధు , నిరుద్యోగ భృతి లాంటి హామీలను అమలు చేయడంలో కెసిఆర్ సర్కార్ ఘోరంగా విఫలమైందన్నారు. అర్హులైన ప్రజలు ఎంతోమంది ఉన్నా నేటికీ ప్రభుత్వ పథకాలు అందడంలేదని,

ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమన్నారు. మళ్లీ రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని అనేక మోసపూరిత ప్రకటనలు చేస్తున్నారనీ, బీసీబంధు, మైనారిటీ బంధు, గిరిజన బంధు, గృహలక్ష్మి లాంటివి ప్రకటించారు. కానీ ఎవరికీ ఒక్క రూపాయి ఇవ్వడం లేదనీ విమర్శించారు. కెసిఆర్ ఇవన్నీ ఎన్నికల కోసమే ప్రకటిస్తున్నారనీ, కెసిఆర్ మాటలకు చేతలకు పొంతనలేదనీ, కెసిఆర్ మోసపు మాటలు ప్రజలు నమ్మడానికి సిద్దంగా లేరని, రాబోయే కాలంలో కేసీఆర్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బాస సత్యనారాయణ, గుగ్గిళ్ల రమేష్, బంగారి రాజేంద్ర ప్రసాద్, ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, దరువు ఎల్లన్న, జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, కళ్లెం వాసుదేవారెడ్డి, ఉపాధ్యక్షులు మాడ వెంకట్ రెడ్డి, గుర్రాల వెంకట్ రెడ్డి, గడ్డం నాగరాజు, సొల్లు అజయ్ వర్మ, దురిశెట్టి సంపత్, అధికార ప్రతినిదులు బొంతల కళ్యాణ్ చంద్ర, జానపట్ల స్వామి, మానకొం డూర్ అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి, కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్, తిమ్మాపూర్, గన్నేరువరం, మానకొండూర్, ఇల్లంతకుంట మండలాల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, నగునూరి శంకర్, రాపాక ప్రవీణ్, నాగసముద్రం సంతోష్ తో పాటుగా పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

